# 5,983 అధ్యాపక పోస్టులు ఖాళీ

**ఈనాడు, దిల్లీ:** దేశవ్యాప్తంగా యూజీసీ పరిధిలోకి వచ్చే 40 కేంద్రీయ విశ్వవిద్యాలయాల్లో 5,983 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఇందులో 1,284 ప్రొఫెసర్, 2,185 అసోసియేట్ ప్రొఫెసర్లు, 2,514 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులున్నాయి. ఈ విషయాన్ని కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ సహాయమంత్రి మహేంద్రపాండే సోమవారం లోక్‌సభలో చెప్పారు.